

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

భూ దేవంత



ఓపిక సబితమ్మది



- నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి విద్యాహబ్‌గా మహేశ్వరం
- సబితమ్మ కృషితోనే మెడికల్, డిగ్రీ, లా కాలేజీలు
- తాగునీటి సమస్య తీరింది
- మోసగాళ్ల మాటల వింటే... మోసపోతాం
- బీఆర్ఎస్‌తోనే వికారాబాద్ జిల్లా
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో వికారాబాద్ జిల్లాకు సాగునీరు
- సబితమ్మను, ఆనంద్‌ను ఆశీర్వాదించి అసెంబ్లీ పంపించాలి
- మహేశ్వరం, వికారాబాద్ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

'భూదేవి'కి ఎంత ఓపిక ఉంటుందో.. 'సబితమ్మ'కు అంతే ఓపిక ఉంటుంది. ప్రతి రోజూ ప్రజలతో కలిసి ఉండే వ్యక్తి సబితమ్మ. రాజకీయాల్లో, ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం సబితమ్మకున్నది. ఆమెకు ప్రజా సేవ తప్ప వేరే వ్యాపకం లేదు.' అని సీఎం కేసీఆర్ మంత్రి సబితాఇంద్రారెడ్డికి కితాబు ఇచ్చారు. మహేశ్వరంను విద్యా హబ్‌గా మార్చిన ఘనత కూడా ఆమెదే అన్నారు. సబితమ్మ పట్టుదలతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని సీఎం తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, వికారాబాద్ జిల్లా వికారాబాద్ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ పర్యటించారు.



మహేశ్వరంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్‌లో అభ్యర్థి మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. ఈ సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు..

సబితమ్మ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అఅన్నరు. పనులు కూడా వెంట వెంటనే చేయిస్తారని తెలిపారు. ఏదైనా ఉంటే తన దగ్గరకి వచ్చి మంజూరు చేయిసారన్నారు. బడంగ్‌పేట, మీర్‌పేట, జల్‌పల్లి, తుక్కుగూడల్లో గతంలో కాంగ్రెస్ దగాకోరు రాజ్యం సృష్టించిన పెద్ద సమస్య ఉండేదన్నారు. వర్షాలొచ్చినప్పుడు ఇక్కడి చెరువుల్లోని నీరు విడిచిపెడితే లోతట్టు ప్రాంతాలు కొట్టుకుపోయేవి.. వీడువకుంటే నేమో పై భాగంలోని కాలనీలు మునిగేవి..

▸ మిగతా 2లో...

సీపీఐ(ఎం)తోనే..

పేదలకు న్యాయం

- రామోజీ ఆధీనంలోని భూముల స్వాధీనానికి అవిశ్రాంత పోరాటం
- అడుగు పెట్టకుండా నిర్మించిన అడ్డుగోడలను తొలగిస్తాం
- 2007 నుంచి ఆగని 600 మంది లబ్ధిదారుల పోరాటం
- మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహా నాయకత్వంలో ఇండ్ల స్థలాలు
- 15ఏండ్లు దాటినా కబ్జాలు చూపని ప్రభుత్వం
- సీపీఐ(ఎం) గెలుపుతోనే ఇండ్ల స్థలాలు





అది 2007.. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకత్వంలో భూ పోరాటాలు ఉధృతంగా సాగాయి. నాగన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని 185, 203లోని ప్రభుత్వ భూమిని పోల్కంపల్లి, నాగన్‌పల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాల ప్రజలు ఆక్రమించారు. నిల్వ నీడ కోసం గుడిసెలు వేశారు. ఆ పోరాటానికి సీపీఐ(ఎం) నాయకత్వం వహించింది. అప్పటి రాష్ట్ర కార్యదర్శి బీవీ రాఘవులు సారథ్యంలో పేదలు ఆ భూముల్లోకి వెళ్లారు. ఈ పోరాటానికి రామోజీ ఫిలింసిటీకి అనుబంధంగా ఉన్న కొంతమంది అడ్డుపడ్డారు. గుడిసెలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. పేదలు వారిని తరిమితే పరుగులు తీశారు. ఆరు మాసాల వ్యవధిలోనే సీపీఐ(ఎం) పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చింది. సుమారు 600 మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేసింది. కానీ కాలక్రమేణా ఆ భూముల్లోకి పోకుండా రామోజీ యాజమాన్యం అడ్డుకుంది. ఇండ్ల స్థలాలకు కేటాయించిన ప్రభుత్వ భూమి చుట్టున్న మరిన్ని భూములనూ ఆక్రమించి అడ్డుగోడ నిర్మించింది. దాంతో ఇటు రామోజీరావు అటు పేదల మధ్య పోరు కొనసాగుతోంది. రామోజీరావు అడ్డుగోడలను తొలగించుకుని పేదలు సీపీఐ(ఎం) నాయకత్వంలో భూముల్లోకి వెళ్లారు. ఎర్రజెండాలు పాతారు. ఇక్కడే ఇండ్ల నిర్మాణం చేసుకుంటామని ప్రతినభూనారు. ఈ పోరాటానికి సీపీఐ(ఎం) నాయకత్వం వహించింది. ఆ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ఎర్రజెండా బిడ్డ పి.యాదయ్యకు ఓటేయాలని సీపీఐ(ఎం) కోరుతోంది. సీపీఐ(ఎం) గెలుపుతోనే పేదలకు ఇండ్ల స్థలాలు సాధ్యమని స్పష్టం చేస్తోంది.

7లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలి



2

పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి



2

గచ్చిబౌలి పరిధిలో రూ.5 కోట్లు పట్టివేత



నవతెలంగాణ

సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలి



- జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్
- భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిరంతరం ప్రజా, కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడి గల్ల భాస్కర్ కోరారు. గురువారం తుర్క యంజాల్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని కాడిగళ్ల భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ తుర్కయంజాల్ కమ్మగూడ, రాగన్నగూడ, ఇంజాపూర్, తొర్రూర్, మునగనూర్, కోహెడ, సంఘీ గ్రామాల్లో వీధి వీధినా తిరుగుతూ పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్య విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

అంతకుముందు అంబేద్కర్ చౌరస్తాలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పార్టీ జిల్లా కార్య దర్శి కాడిగళ్ళ భాస్కర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే పార్టీని ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. విలువైన ఓట్లను ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అభ్యర్థికి వేయాలని కోరారు. తుర్క యంజాల్ లాంటి పట్టణ ప్రాంతంలో అనేక మంది ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని చేరదీసి ఇంటి స్థలాలు కావాలని, డబుల్ బెడ్రూంలో ఇవ్వాలని, ఇలాంటి అనేక ప్రజా సమస్యల పైన పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీకి ఉందన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజల కోసం పనిచేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ, అలంపల్లి నరసింహ, సి హెచ్ జంగయ్య, కే.జగన్, పి.అం జయ్య, కీసర నర్సిరెడ్డి, అల్వాల రవికుమార్, మున్సిపల్ నాయకులు ఏం సత్యనారాయణ, ఇళ్ళారి భాస్కర్, కొండిగారి శంకర్, జె ఆశీర్వాదం, ఎన్ యా దయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, శారద, వరలక్ష్మి, ప్రజానాట్యమండలి కళాకారులు శారద, రాజు, గణేష్, నాయకులు బుగ్గరాములు, చంటి, కృష్ణ, శంకరయ్య, మాల్యాద్రి, శ్రీనివాసులు, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారు దూకుడు ఆపడం ఎవరి తరం కాదు

- బీఆర్ఎస్ నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్



నవతెలంగాణ-శంషాబాద్

కారు దూకుడు ఎవరు ఆపలేరని బీఆర్ఎస్ నర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని నర్కూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర గామిగా నిలపారని అన్నారు. ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు, ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టిన ప్రకాష్‌గౌడ్ ప్రజల అభిమానులతో నాలుగోసారి లక్ష మెజారిటీతో గెలుస్తారన్నారు. కారు దూకుడులో కాంగ్రెస్, బీజేపీ మట్టి కరవక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందనవెల్లి శ్రీనివాస్, హిరేకార్, శివాజీ, గణేష్ చంద్రశేఖర్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

భూ దేవంత ఓపిక సబితమ్మది

(మొదటి పేజీ తరువాయి)

ముందునుయ్యి.. వెనుక గొయ్యిలా ఉండేదన్నారు. సబితమ్మ పుణ్యమా అని హైదరాబాద్ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెయ్యి కోట్ల రూపాయలతో నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం తీసుకుని బాగు చేసుకున్నామని తెలిపారు. సబితమ్మ చొరవతోనే బడంగ్‌పేట, మీర్‌పేట, జల్‌పల్లి తదితర ప్రాంతాల్లో రూ.100 కోట్లతో నాలాలు, చెరువులను అద్భుతంగా సుందరీకరణ చేసుకున్నామన్నారు. ఈ విషయాన్ని మీరెప్పుడూ మరిచిపోవద్దని సూచించారు.

హైదరాబాద్‌లోని మహేశ్వరం, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ మొత్తం, సబర్బన్ ఏరియా ప్రాంతమంతా తాగునీటి కోసం చాలా సమస్యలు లేవంట చేసుకున్నామన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రూ.670 కోట్లతో నగర శివారు ప్రాంతాలన్నింటికీ కూడా తాగునీటి సమస్యను సబితమ్మ ఆధ్వర్యంలో తీర్చుకున్నట్లు తెలిపారు.

ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ప్రత్యేకంగా వచ్చే పైప్ లైన్ కూడా పూర్తయితే మహేశ్వరంతో పాటు ఇతర సబర్బన్ ఏరియాలలోనూ తాగునీటి సమస్య శాశ్వతంగా సమసిపోతుందన్నారు. డిగ్రీ కాలేజీలు, లా కాలేజీలను సబితమ్మ ఏర్పాటు చేయించిందన్నారు. ఇవ్వాలా కందుకూరులో మెడికల్ కాలేజీ వచ్చిందంటే కేవలం సబిత ఇంద్రారెడ్డి, రంజిత్ రెడ్డిల పట్టుదల వల్లనే సాధ్యమైందన్నారు.

మెడికల్ కాలేజీకి అనుబంధంగా 500 పడకల హాస్పిటల్, నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీలు కందుకూరు మంచి డెవలప్మెంట్ హబ్‌గా మారనున్నన్నది. కందుకూరు వరకు మెట్రో రావాల్సిందేనని కేబినేట్ మీటింగ్‌లోనే సబితమ్మ పట్టుబట్టి సాధించుకున్నది. మహేశ్వరం నియోజకవర్గంపై ఆమెకు అంత ప్రేమ ఉంది.' అని సీఎం తెలిపారు. మన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తుక్కుగూడలో 52 కొత్త పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కూడా సమీపంలోనే ఉందన్నారు. 'ఫాక్స్ కాన్ పరిశ్రమ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగాలు వస్తాయి. ఫాక్స్ కాన్ కంపెనీ వాళ్లు మన దగ్గర మరింతగా విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పూర్తయితే రెండు, మూడు లక్షల మందికి ఉద్యోగాలొస్తాయి. పరిశ్రమలు తేవడం, మౌలిక వసతుల మెరుగు, రోడ్లు, తాగునీరు పనుల అభివృద్ధిలో సబితమ్మ పడే తపన మామూలుగా ఉండదు. సబితమ్మ ఎప్పుడుకూడా మంత్రినని గర్వపడే మనిషి కాదు. తాను ఒక సామాన్య కార్యకర్త అనుకొంటూనే పనిచేస్తుంది ' అని సీఎం కేసీఆర్ తెలిపారు.

'సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి.. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుందాం. వర్షపడుతున్నా లెక్కచేయకుండా ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన అక్కాచెల్లెండ్లు, అన్నాదమ్ములకు నా నమస్కారం. పెద్ద ఎత్తున ప్రజలు సమావేశానికి వచ్చారంటేనే సబితమ్మ గెలుపు ఖాయమని నిర్ధయమైతావుంది' అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. వికారాబాద్ సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే వికారాబాద్ జిల్లా సాధ్యం అయిందన్నారు. వికారాబాద్ జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగు అందిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది ఇలాగే కొనసాగాలంటే మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశాల్లో ఎంపీ రంజిత్‌రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





భూ మాత కాదు.. భూ 'మేత' : సీఎం కేసీఆర్

' కాంగ్రెసోళ్లు 'ధరణి' తీసి బంగాళాఖాతంల వేస్తరట. మరి ఏం పెడుతరంటే 'భూ మాత' అని పెడుతరట. కాంగ్రెసోళ్లు పెట్టేది భూమాత కాదు.. భూ 'మేత'. తెలంగాణ తెచ్చినోడు ఎవరు, 24 కరెంటు ఇచ్చింది ఎవరు, ఇంటింటికీ మంచినీళ్లు తెచ్చింది ఎవరు.. కేసీఆర్ యే కదా. ఎనుకటికీ ఎవరో అన్నరట.. మీరు మొత్తం వంటలు చేసి తయారు పెట్టుండ్రు..యాళ్లకు నేనొచ్చి వడ్డిస్తానని.. కాంగ్రెసోళ్ల పరిస్థితి ఇప్పుడు అట్లుంది' అని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. మనదేశంలో రావాల్సినంత రాజకీయ పరిణతి రాలేదు. అలా వచ్చిన విదేశాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం మనకైంది.. మన పైసలు మన దగ్గరే ఉంటున్నయి కాబట్టి అభివృద్ధి అంత సాధ్యమైతావున్నదన్నారు. రైతు బాగుండాలని రాష్ట్రంలో వ్యవసాయ స్థిరీకరణ కోసం తగిన చర్యలు తీసుకున్నమన్నారు. 24 గంటల ఉత్తమమైన కరెంటు అందిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు బంధు'ను బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా ఇస్తున్నదన్నారు. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే వారి కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు రూ.5 లక్షల బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. రైతు సంక్షేమ పథకాల వల్ల తెలంగాణ రైతుల ముఖం ఇయ్యాల కొంచెం కొంచెం వెలుగుతుందన్నారు. ఇంకొద్ది ఏండ్లు చేస్తే ఇక రైతులకు ఎవరేం ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నారు. రైతుల భూములు అన్యాక్రాంతం కావద్దని, ఎవరు పడితే వారు పేర్లు మార్చొద్దని ధరణిని తెచ్చామన్నారు. ఎవరి చేతుల్లో ఈ రాష్ట్రం ఉంటే మంచిదని ఆలోచించి వజ్రాయుధం లాంటి ఓటును సద్వినియోగం చేసుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందన్నారు.

' కాంగ్రెస్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్‌కు ఎక్కడ పనిలేదు 'రైతుబంధు' వేస్ట్‌గా ఇస్తున్నడంటుండు, 'రైతు బంధు' ఉండాల్నా వద్దా అంటే ప్రజలేమో ఎక్కడికి పోయినా కావాలంటున్నరు. కేసీఆర్ ప్రజలు కోరుకున్నదే చేస్తడు. మహేశ్వరంలో సబితారెడ్డిని గెలిపించండి.. 'రైతు బంధు' మొత్తాన్ని రూ.పదివేలే కాదు రూ.పదహారు వేలకు పెంచుకుందాం' అని కేసీఆర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంటు చాలు.. 24 గంటల వేస్ట్ అంటుండు 3గంటల కరెంటు సరిపోతదా అని, రైతులు ఎక్కడా 10 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నారా..? రైతులు అందరూ ఒకే సారి 10హెచ్‌పీ మోటర్లు ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్స్ ఉంటాయా అని సీఎం కేసీఆర్ సభలో రైతులను అడిగారు. ఈ తెలివి తక్కువ దద్దమ్మలు చెప్పే మాటలు వింటే రైతులకు మళ్లీ వెనకటి రోజులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఎల్లప్పుడూ ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. గత కాంగ్రెస్ పదేండ్లలో మైనార్టీల కోసం రూ.2000 కోట్లను మాత్రమే ఖర్చు చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో రూ.12000 కోట్లను ఖర్చు చేసిందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో ప్రతిరోజూ ఘర్షణలే.. గడబిడలే. కర్ఫ్యూలే. కానీ మన పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కర్ఫ్యూ లేదు. ప్రశాంతంగా ఉందన్నారు. హిందూ, ముస్లింలు తనకు రెండు కండ్లు అన్నారు. మోసగాళ్ల మాటలు వింటే మోసపోతామని అన్నారు. మంచి చేసే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ పట్టణ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై అదర్ ప్రిసైడింగ్ అధికారులకు (ఓపిఓ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఏపీఓలకు ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ విధానంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికిలోనూ కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. ఎలాంటి చిన్న తప్పు జరిగిన అందరూ బాధ్యులవుతారని రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు. మాక్ పోలింగ్ ప్రక్రియ చాలా ప్రాముఖ్యతతో కూడినదని మాక్ పోల్ జరిగిన తర్వాత నిర్వహించిన అన్ని క్లియర్ చేసి పోలింగ్‌ను చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా మెరీనాట్ స్కూల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్న ఈవీఎం కమిషనింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, డీహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య, తదితరులు ఉన్నారు.

28న బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవాలి

- జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రాంబాబు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్



శాసనసభ ఎన్నికలు, వరసగా బ్యాంకులకు సెలవులు ఉన్నందున ఈనెల 28వ తేదీన మాత్రమే గ్రామీణ ఖాతాదారులు తమ లావా దేవీలను నిర్వహించుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంత బ్యాంకు సిబ్బంది అందరూ ఎన్నికల విధులలో పాల్గొంటున్నందున ఈనెల 29, 30 తేదీలతో పాటు 25, 26, 27 తేదీలలో వరసగా ప్రభుత్వ సెలవులు ఉన్నందున ఖాతాదారులు ఇట్టి విషయాన్ని గమనించాలని తెలిపారు. తమ లావాదేవీలను ఈనెల 28న నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ సెలవులు తప్ప మిగతా అన్ని రోజులలో బ్యాంకులలో యధావిధిగా పనిచేస్తాయని తెలిపారు. ఖాతాదారులు ఇట్టి విషయాన్ని గమనించి, అసౌకర్యానికి గురి కాకూడదని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం





- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య

నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి మండలంలోని లక్ష్మారెడ్డిగూడ, శేరిగూడ, రామాంతపూర్, సంకేపల్లి, అంతప్పగూడ, మంచర్ల గూడ, కచ్చిరెడ్డి గూడ, లచ్చిరెడ్డి గూడ, కొత్తగూడ, పర్వేద, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల అభివృద్ధికే ప్రజలు ఓటు వేయాలన్నారు. గ్రామాల్లో నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న తనను ఆదరించి, కారు గుర్తుకు ఓటేసి, మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోందనీ, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చినా, వారు పదవులను అనుభవించారు తప్పా, ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే, సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్‌ల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ నాయకులు మాదగోని జంగయ్యగౌడ్

నవతెలంగాణ-మంచాల



ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డినీ అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు మాదగోని జంగయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆరుట్ల అనుబంధ గ్రామమైన అని బుగ్గతండా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలతో ప్రతి ఒక్కరీలో జోష్ నింపిందన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి పాండు, మార సురేష్ పాల్గొన్నారు.



వినాయక కన్వెన్షన్‌లో ఘనంగా చండీయాగం,హెూమం

- నేడు వినాయక కన్వెన్షన్ ప్రారంభం
- వినాయక కన్వెన్షన్ ప్రొప్రైటర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని పాత కుంట ఆదర్శనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక కన్వెన్షన్ లో గురువారం చండీ యాగం హెూమం ఘనంగా నిర్వహించారు. 24న ప్రారంభోత్సవం ఉంటుందని వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రొప్రెటర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యా విఠల్ నాయక్ తెలిపారు. మూడెకరాల స్థలంలో ఫంక్షన్ హాల్, ఎకరా స్థలంలో పార్కు నిర్మించినట్టు తెలిపారు. అధు నాథన హంగులతో, అన్ని వస్తులతో పూర్తి స్థాయిలో ఏసీ హాల్‌తో సుంద రంగా తీర్చిదిద్దినట్టు నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు అధికారులు ప్రజలు హాజరై ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

భారీ వర్షంలోనూ సీఎం సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం మండల పరిధిలోని గ్రామాలు, తండాల ప్రజలు గురువారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలకు బస్సుల్లో, డీసీఎంలు, కార్లు మోటార్ సైకిళ్లపై ప్రజలు తరలివెళ్లారు. ఉదయం నుంచి యువకులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు బడంగ్ పేట్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తరలి వెళ్లారు. అయితే భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా మహిళలు బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కని రాజు, ఆరడి వెంకటేష్ యాదవ్, పులిమామిడి జనార్ధన్‌గౌడ్, కొండని లక్ష్మణ్, జగన్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ గౌడ్, కృష్ణారెడ్డి, సత్తయ్య ప్రవీణ్, తదిదారులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా సరఫరా చేస్తే కఠిన చర్యలు

- ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

మద్యం అక్రమంగా సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 15 రోజుల నుంచి ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను ఆమె వెల్లడించారు. 31 కేసులు నమోదు కాగా, 9 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. రూ.17 లక్షల విలువ ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, గుడుంబా, కల్లు, బెల్లం పానకాన్ని ధ్వసం చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా, బెల్టుషాపులో మద్యం అక్రమ అమ్మితే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు ప్రవీణ్, హన్మతు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ది : ఎంపీటీసీ



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని షాబాద్ ఎంపీటీసీ అశోక్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్నీ వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ అంజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి యేటా రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం, ఉద్యమ కారులకు 250 చ.గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షలవిద్యా భరోసా కార్డు, ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్ నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత ద్వారా నెలకు రూ.4 వేల పింఛన్లు, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, భీమా వంటి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్నట్టు తెలిపారు. దివంగత వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, ఏక కాలంలోరుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు గుర్తు చేశారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో పరిపాలనలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వక రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రతి ఒక్కరూ కేసీఆర్ కుటుంబ పాలనకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంగలి శివకుమార్, వార్డు మెంబర్లు గౌరీశ్వర్, రాజు, గౌతమ్, మల్లేష్, నాయకులు మల్లేష్, సత్తయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

కార్మిక సోదరులు ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించాలి

- కార్మికుల పక్షాన నిరంతరం సీపీఐ(ఎం) పోరాటం
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి, భారీ మెజార్టీతో గెలిపించాలి
- కార్మికులంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తును మరవద్దు
- కార్మికుల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలను ఓడించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భూపాల్, జయలక్ష్మి



యాచారం సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-యాచారం

కార్మిక సోదరులంతా ఎర్రజెండా అభ్యర్థికి అధికంగా ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భూపాల్, జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం యాచారం మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ నిరంతర పోరాటాలకు సీపీఐ(ఎం) పార్టీ మద్దతు ఉంటుందన్నారు. ఈ మధ్యనే అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్ల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఘనత సీపీఐ(ఎం)కు మాత్రమే దక్కుతోందన్నారు. ఆ ఉద్యమాలు సీపీఐ(ఎం) మద్దతుతోనే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టు చెప్పారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిని అవలంభించిందని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) నాయకులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జూలకంటి రంగారెడ్డి, కొందరు కార్మిక నాయకులు మనకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వంతో ఉద్యమించారని తెలిపారు. అందుకే కార్మికుల ఉద్యమాలకు, వారి సంక్షేమానికి నిరంతరం ఎర్రజెండా అండగా నిలబడిందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ ఒక్క సారి ఆలోచన చేసి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, పెండ్యాల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందు నాయక్, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- మీర్జాగూడ సర్పంచ్ భీమయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి పట్టం కట్టండి అని మీర్జాగూడ గ్రామ సర్పంచ్ భీమయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ గ్రామంలోని పలు కాలనీలల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్టు తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్జగూడ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం కుమ్మరిగూడ గ్రామానికి చెందిన దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరరలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు అధిక ఓట్లేసి, మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, నాయకులు రమేష్‌యాదవ్, అవిలాష్‌గౌడ్, సర్పంచ్ నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- సబితా ఇంద్రారెడ్డి విజయం తథ్యం

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జడ్పీటీసీ



నవతెలంగాణ-కందుకూరు

ప్రజా ఆశీర్వాద సభ మహేశ్వరం నియోజకవర్గం ఎయిర్ పోర్ట్ రోడ్డు, సుల్తాన్‌పూర్ లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ గెలవాలని 'ప్రజా ఆశీర్వాద సభ' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆమె విజయం తథ్యమని అన్నారు. ఈ సందర్భంగా కందుకూరు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంబుల గణేష్ రెడ్డి పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శుక్రవారం | నవంబర్ 24 2023 | www.navatelangana.com

రాంపూర్ తండాలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



తండా వాసులతో హనుమంత్ రెడ్డి నృత్యం

నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని రాంపూర్ తండాలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం గురువారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా హనుమంత్ రెడ్డి, డీలర్ అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ రామచంద్రారెడ్డి తాండా వాసులతో బంజారా నృత్యాలు చేశారు. ప్రసాద్ అన్న గెలుపు కోసం తాండవాసులును చేయి గుర్తుకు ఓటు వేసి వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరణి తీసేస్తే మళ్లీ దళారీల రాజ్యమే





- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటును కాంగ్రెస్ కాకి ఎత్తుకుపోతుంది
- కాంగ్రెస్ నేతలు పెట్టేది భూమాత కాదు భూమేత
- బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- వికారాబాద్‌లో ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణి తీసేస్తే మళ్లీ దళారీల రాజ్యమే వస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తామంటున్న భూ మాతకా దని భూ మేత అని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఉన్న 24 గంటల కరెంటును కాంగ్రెస్ కాకి ఎత్తుకుపోతుందన్నారు. గురువారం వికారాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరై మాట్లాడారు.. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో ఉండే విలువైన ఆయుధం ఓటు మాత్రమేనని తెలిపారు. కాంగ్రెస్ 58 ఏండ్లు గోస పెట్టింది ఓటు వేసే ముందు అభ్యర్థితో పాటు వారి పార్టీ చరిత్రను కూడా చూడాలని ఓటర్లకు సూచించారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని చెప్పారు. తెలంగాణను కాంగ్రెస్ 58 ఏళ్ల పాటు గోసలు పెట్టిందన్నారు. తెలంగాణ రాగానే ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చామని తెలిపారు. అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలతో పాటు మేని ఫెస్టోను వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల మధ్య ఉన్న తేడాను ప్రజలకు చెప్పారు. కులం, మతం లేకుండా అందరిని కలుపుకొని పోతున్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఒకే విడతలో దళితబంధు వికారాబాద్‌ని యోజకవర్గంలో అధిక మొత్తంలో దళితులు ఉన్నారని ఎన్నికల అయిపోయిన వెంటనే ఒకే విడుతలో దళిత కుటుంబాలకు దళిత బంధు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అనంతగిరిని పర్యటక కేంద్రం మారుస్తామని చెప్పారు. అక్కడ ఉన్న దేవాలయాన్ని మరిం త అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి నీటిని వికారాబాద్‌కు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వికారాబాద్‌లో ఎవరు గెలిస్తే హైదరాబాద్‌లో అధికారంలో ఉంటారని అందువలన మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరారు.



కేసీఆర్ రాకుంటే వికారాబాద్ జిల్లా అయ్యేది కాదు : బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్

కేసీఆర్ రాకుంటే వికారాబాద్ జిల్లా కాకుండ దని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సీఎం కేసీఆర్ సభలో ఆయన మాట్లాడారు.. రూ.235 కోట్లతో వికారాబాద్‌లో మెడికల్ కాలేజ్, రూ.15 కోట్లతో ఆయుష్ కాలేజ్ నిర్మించుకున్నామని తెలిపారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ.96 కోట్లు మున్సిపల్ అభివృద్ధికి, రూ. 60 కోట్లు కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. ధారూర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, మోహన్‌పేట మడల కేంద్రంలో మైనార్టీ జూనియర్ కళాశాల, జిల్లాలో గిరిజన గురుకుల పాఠశాల మంజూరు చేయాలని కేసీఆర్‌ను కోరారు. ఈ నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఒకసారి ఎమ్మెల్యేగా చేశారని, మరో మారు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో చేయని పనులు మన రాష్ట్రంలో ఎలా చేస్తారని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. పదిరోజులు కష్టపడి బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూ దనాచారి, మాజీ చైర్మన్ నాగేంద్రగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు నందు, మున్సిపల్ మాజీ చైర్మన్ పుష్పత్తి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, పట్టణ ప్రాప్తి అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆఫీస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వృద్ధుల పోస్టల్ బ్యాలెట్ ఓటు ఎంతో కీలకం



- ఎన్నికల నిర్వహణ ఆధికారులు పురందాస్, శ్రీనివాస్
- కుల్కచర్లలో పీఎస్ 136లో పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు

నవతెలంగాణ-కుల్కచర్ల

వృద్ధుల పోస్టల్ బ్యాలెట్ ఓటు ఎంతో కీలకమని ఎన్నికల నిర్వహణ అధికారులు పురందాస్, శ్రీని వాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వృద్ధురాలు నర్సమ్మ (80) తమ అమూల్యమైన ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధురాలు మాట్లాడుతూ.. వయసు మీద పడి శరీరం సహకరించని తరుణంలో ఎన్నికల అధికారులు ఇలాంటి అవకాశం కల్పించడం ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ పద్మమ్మ ఆశా వర్కర్ సునీత, (బీ ఎల్‌ఓలు) పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి సయ్యద్ జాకిర్ సస్పెండ్



- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రావు

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ జకీర్‌ను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రమోద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహి పాల్ రెడ్డి, బీఆర్ఎస్ అంతారం గ్రామ ఉపాధ్యక్షులు కాశీం తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో కారు జోరు



- ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్‌లో ప్రచారంలో కారు జోరుతో ముందుకు దూసుకెళ్తుంది అని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో బీఆర్ఎస్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ తరఫున నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రచార కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడోసారి గాంధీని శేర్లింగంపల్లి ఎమ్మెల్యేగా ఎన్నుకుని అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య

నవతెలంగాణ-పరిగి

లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) పరిగి మండలం ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. అన్ని పార్టీల నాయకులూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. పాలకులు ప్రజల కీలక సమస్యలు పరిష్కరించకుండా దాటావేస్తున్నారని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల తరుపున ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు, కార్మిక వర్గానికి, రైతులకు, విద్యార్థులకు అండగా ఉందన్నారు. పరిగి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బీజేపీ మతో న్మాదం పార్టీని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిగి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, సాగుభూమి సమస్యలు, ధరణి వం టి రైతుల, మహిళాల, వికలాంగుల, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తారో సామాజిక శక్తులను, పోరాటాలను బలపరుస్తారో అటువంటి లౌకికశక్తులకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండీ.హబీబ్, ఎహ్. సత్తయ్య, రఘురామ్, సీఎహ్ సత్యయ్య, శేఖర్, లాలయ్య, శివ, రాంచంద్రయ్య, కృష్ణ, ఆసిద్, వెంకటయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహేష్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



● ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి



నవతెలంగాణ-కుల్కచర్ల

పిలిస్తే పలికే నాయకుడు పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రతిమా రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఆమె ప్రచారం నిర్వహించారు. మహిళా విభాగం నాయకురాలు మాధవిరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఆమెకు స్వాగతం పలికారు. ప్రతిమారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే మరో మారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. పరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మహేష్ రెడ్డిని రెండోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, కృష్ణ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కటిక నరసింహులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బిచ్చయ్య, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డిని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి





● యాలాల జడ్పీటీసీ సభ్యులు సిద్రాల సంధ్యారాణి

నవతెలంగాణ-యాలాల

మండలంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మురంగా సాగుతుంది. యాలాల జడ్పీటీసీ సభ్యులు విద్యావేత్త, సిద్రాల సంధ్యారాణి ఆధ్వర్యంలో మండలంలోని అక్కంపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ లక్ష్మీనారాయణ, ముఖ్యనాయకులతో కలిసి గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 30వ తేదిన ఈవీఎం మిషన్‌లో కారుగుర్తుకు ఓటు వేయడంపై అవగాహన కల్పించారు. కారుగుర్తుకు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీ సంధ్యారాణి మాట్లాడుతూ..బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి, జడ్పీ అధ్యక్షులు పి.సునీతా రెడ్డి తాండూరు గడ్డపై ప్రత్యేక చొరవ చూయిచి అత్యధిక నిధులు తెచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామయువకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు జగన్ నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య జగన్ గణేష్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

నవతెలంగాణ-మర్పల్లి

రేవంత్ రెడ్డి సీఎం కాగానే 6 గ్యారంటీలపై తొలి సంతకం

● మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్





నవతెలంగాణ-ధారూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీల పథకాలపై తొలి సంతకం చేస్తాడని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలం నాగసాన్పల్లి, తరిగోపుల, మైలారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని ప్రసాద్ కుమార్‌కు స్వాగతం పలికారు. గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేస్తాడన్నారు. మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కేసీఆర్‌ను గద్దెదించి పేదల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి అధికమెజారిటీతో తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, గ్రామపెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో జోరుగా ‘ పైలెట్ ’ ప్రచారం



● పైలెట్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

● ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం ప్రజలు పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం కంసాన్పల్లి, గోటిగ్గకలాన్, గోటిగా కుర్దు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ అభ్యర్థి ‘మన ఊరు, మన ప్రాంతానికి చెందిన వాడు కాదని’ అన్నారు. పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దని ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే.. బయటివాడు బయటోడే అన్నారు. అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్‌రెడ్డి, సికిందర్‌ఖాన్, గాంగ్వార్, రంగారెడ్డి అశోక్ గౌతం, ఎంపీటీసీ శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్‌రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సి రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు తైక్వాండో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సర్టిఫికెట్ అందజేత





నవతెలంగాణ-తాండూరు

తైక్వాండో క్రీడా తనను తాను రక్షించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయని చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మదార్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సంజీవరావు, తెలంగాణ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్ తెలిపారు. గురువారం తాండూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో క్రీడాకారులకు..తెలంగాణ ప్రభుత్వం వికారాబాద్ జిల్లా తైక్వాండో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సర్టిఫికెట్స్‌లను అందజేశారు. వారు మాట్లాడుతూ.. నెల రోజుల పాటు మాస్టర్లు కుశల్, మనోహర్ వద్ద క్రీడాకారులు సెల్ఫ్ డిఫెన్స్, నాన్ చాక్, స్టిక్, ఫైటింగ్, త్రోస్, తదితర వాటిలోతైక్వాండో శిక్షణ తీసుకున్నారు. నేడు బాలికలపై అఘాయిత్యాలు జరుగకుండా, బాలికలకు ఈ క్రీడా తనను తాను రక్షించుకునేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చదువుతోపాటు ఈ క్రీడ భవిష్యత్‌లో రాణించేందుకు ఉపయోగకరంగా ఉందని.. అంతేగాకుండా ఉద్యోగ కల్పనలో రిజర్వేషన్ పొందేందుకు వీలుగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు నవదీప్, నక్షత్ర, నోమాన్, మహరిన్ ఫిర్దోస్, ఆయానుద్దీన్, శరణ్య అలీం, నరసింహ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దిర్సంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి



● గంటల పాటు రోడ్డుపై బైఠాయించిన దిర్సంపల్లి గ్రామస్తులు

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దోమ జడ్పీటీసీపై వ్యతిరేక నినాదాలు చేసిన ఆయా పార్టీల నాయకులు



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయా పార్టీల నాయకులు గురువారం ప్రధాన రోడ్డుపై బైఠాయించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దోమ జడ్పీటీసీపై వ్యతిరేక నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 22న పరిగి పట్టణ ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ దాదాపూర్, గ్రామాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే మండల కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. విషయంతో జీర్ణించుకుని దిర్సంపల్లి గ్రామస్తులు దిర్సంపల్లి అన్ని గ్రామాలకు అందుబాటులో ఉన్న గ్రామాన్ని విడిచిపెట్టి మారుమూలనా ఉన్న దాదాపూర్‌ను మండల కేంద్రంగా ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ప్రకటనకు ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి, దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి కారణమని దిర్సంపల్లి గ్రామ ఆయా పార్టీల నాయకులు తెలిపారు. దిర్సంపల్లిని మండల కేంద్రంగా ప్రకటించే వరకు ధర్నాలు, రాస్తారోకులు చేస్తమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రాములుగౌడ్, బందయ్య, సత్యయ్యగౌడ్, హనుమంతు, భగవంత్‌రెడ్డి, ఖాజా, గ్రామపెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) గెలుపుతోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నాగన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 189, 203లో సుమారు 179 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉంది. గూడులేని పేదలకు ఈ భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ(ఎం) నాయకత్వంలో 2007లో నాగన్‌పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాల పేదలు ఆక్రమించారు. వేలాదిమంది పేదలు అక్కడే గుడిసెలు వేశారు.. ప్రభుత్వ యంత్రాంగం వాటిని తొలగించినా.. వెరవలేదు. ఈ క్రమంలో అటు కాంగ్రెస్ నాయకుల సైతం రామోజీరావుకే వత్తాసు పలికారు. పేదలపైకి దాడికి పూనుకున్నారు. ఆ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకత్వంలోని పేదలకు కాంగ్రెస్ నేతలకు మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. నెలల తరబడి అక్కడే కాపురాలున్నారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. 2007 చివరి అంకంలో సుమారు 670 మందికి పైగా పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాలను కేటాయించింది. సర్టిఫికెట్లను జారీ చేసింది. ఇండ్లు నిర్మించుకునే క్రమంలో ఆలస్యం కావడంతో మళ్లీ రామోజీరావు తన ప్రయత్నాలను ముమ్మరం చేసి పేదలను ఆ స్థలాల్లోకి రాకుండే అడ్డుకున్నారు. పేదలకు కేటాయించిన భూమి చుట్టున్న ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ప్రహరీ నిర్మించుకున్నాడు. పేదల నిత్యం వచ్చిపోయే దారిని సైతం ఆక్రమించి ధ్వంసం చేశారు. పేదల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆక్రమణకు గురైన రోడ్డును విడిపించారు. రామోజీ వేసిన రోడ్డును తవ్వేశారు.

భూముల్లోకి వెళ్లకుండా అడ్డు గోడలు

రామోజీరావు ఫిలింసిటీ పలు సేవా కార్యక్రమాల పేరుతో పోల్కంపల్లి, నాగన్‌పల్లి, గ్రామాలను దత్తత తీసుకుంది. ఆయా గ్రామాల అభివృద్ధి పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఈ క్రమంలోనే నాగన్‌పల్లి, పోల్కంపల్లి శివారులోని ప్రభుత్వ భూములను లీజు పేరుతో ఆక్రమించారు. ప్రభుత్వాన్ని సైతం ఒప్పించుకున్నారు. ఏదైతే పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన భూముల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను ఒక్కొక్కటిగా కాజేశారు. చుట్టూ ప్రహరీలు నిర్మించి పేదలు కేటాయించిన స్థలాల్లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం పేదలకు కేటాయించిన భూముల్లోనే కట్టడాలను చేపట్టారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు..

పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల భూములను దక్కించుకునేందుకు అవిశ్రాంత పోరాటాన్ని కొనసాగిస్తుంది సీపీఐ(ఎం). ఇండ్ల స్థలాలను పేదలకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ సైతం ముట్టడించింది. అయినా అధికారులు దిగిరా లేదు. ఇటీవల 670 మంది పేదలు ఆ భూముల్లో ఎర్రజెండాలు పాతారు. రామోజీ యాజమాన్యంతో పాటు రెవెన్యూ అధికారులు సైతం సంఘటన స్థలానికి వచ్చి సీపీఐ(ఎం) నాయకులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. ఈ భూములపై కోర్టులో కేసున్నందున ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి తమకు అధికారం లేదని రెవెన్యూ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. 2007లో ఇండ్లస్థలాలపై 2011లో ఎందుకు కేసు వేయాల్సిన వచ్చిందని సీపీఐ(ఎం) ప్రశ్నిస్తుంది. పేదల పొట్ట కొట్టేందుకు రామోజీ యాజమాన్యం ప్రయత్నిస్తుందని నాయకులు మండిపడ్డారు. గత రెండు మాసాల క్రితం ఈ భూముల్లో ఎర్రజెండాలు పోతి ఆక్రమించారు. ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేస్తే ఇక్కడే ఇండ్లు నిర్మించుకుంటామని వేడుకుంటున్నారు.

భూపోరు వారసత్వాన్ని బలపర్చాలి



ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల్లోనే ఇండ్లు నిర్మించుకునేందుకు నిర్వహిస్తున్న భూపోరుకు సీపీఐ(ఎం) నాయకత్వం వహిస్తుంది. ఈ పోరాటాన్ని అసెంబ్లీ వరకు తీసుకుపోయేందుకు సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు గెలవడం లేదు. పేదల పక్షాలన నిలిచే ఎర్రజెండా అభ్యర్థి యాదయ్యను గెలిపించాలి. భూ సమస్యలను ప్రభుత్వంతో ఉద్యమిస్తాం. కానీ ఇబ్రహీంపట్నంలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు భూకబ్జాదారుల పక్షమే. పేదలను పట్టించుకోవడం లేదు. సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, ఆ భూపోరాటానికి బలం చేకూర్చాలి.

పి.జగన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు





విజయభేరీ సభను విజయవంతం చేయాలి

- **సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి**
- **కసిరెడ్డితో పాటు పార్టీ శ్రేణులతో కలిసి సభాస్థలం పరిశీలన**
- **సభలో పాల్గొన నున్న మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి**

నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆమనగల్ పట్టణంలో నిర్వహిస్తున్న విజయభేరీ సభను విజయవంతం చేయాలని సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి మాడ్గుల రోడ్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు వ్యతిరేకంగా, సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు అనుకూలంగా తమ ఓటు వేయడానికి ప్రజలు నిశ్చయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తి చేయని బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పుకొచ్చారు. సుమారు 60 వేల మందితో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వంశీచంద్ రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఒకే ప్రాంతం, ఒకే కుటుంబం కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందే విధంగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన తనకు ఎలా ఆదరిస్తున్నారో అదే స్థాయిలో ఆయా మండలాలు, గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి సందీప్, పరిశీలకులు మునీర్ భాయ్, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఖలీల్, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, ఖాదర్ ఖాద్రీ, ఖాదర్, అప్పం శ్రీను, రహీం, కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, మెకానిక్ బాబా, అజీం, నాజర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

సారే రావాలి..కారే కావాలి

- **బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు కడల శ్రీశైలం**

నవతెలంగాణ-కొత్తూరు



మండలంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని సాధించు కుందామని బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కడల శ్రీశైలం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన యెస్‌బిపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి గూడెం పాండు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా, కేసీఆర్ భరోసా, సౌభాగ్యలక్ష్మి, మహిళా సమైక్యలకు సొంత భవనాలు, అన్నపూర్ణ పథకం, అగ్రవర్ణాల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి పథకాల పట్ల ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అంజన్నకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని అంజన్న మరో మారు విజయం సాధించి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎమ్మె నర్సింహా, అంబటి నర్సింహా, అంబటి కృష్ణయ్య, జమకాయల కృష్ణ, మన్నె లక్ష్మయ్య, తిరుపతి, శీను, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు

- **చౌదమ్మగుట్ట తాండలో బీఆర్ఎస్ కార్యకర్తల ఇంటింటి ప్రచారం**

నవతెలంగాణ-షాద్‌నగర్



కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని, బీఆర్ఎస్ హయాంలోనే గ్రామం అభివృద్ధి చెందిందని చౌదమ్మగుట్ట తాండ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చౌదమ్మగుట్ట తాండలో గురువారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు ఉందని అన్నారు. అలాంటి మహనాయకుని ఆధ్వర్యంలో షాద్‌నగర్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో శంకర్, వెంకటేష్, కృష్ణ, రమేష్, శేఖర్, సుమన్, నరేష్, రాజ్ కుమార్, లచిరామ్, సూర్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నతోనే అభివృద్ధి సాధ్యం

- **ఓటమి భయంతో కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు**
- **ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ వై రవీందర్ యాదవ్**

నవతెలంగాణ-కేశంపేట



షాద్‌నగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కేశంపేట ఎంపిపి వై రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం కేశంపేట మండలం సంగెం గ్రామంలో మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. 60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాలకు ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ నాయకులకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఎద్దేవా చేశారు. నోటిని అదుపులో పెట్టుకొని ప్రసంగించాలని లేనియెడల తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జారిందో,ఎవరు మోసపోరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టెందుకు పన్నాగాలు పన్నుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో ప్రజా సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 30న ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కోట్లాది రూపాయలు గ్రామం కోసం కర్చు చేశారన్నారు. కొంతమంది అవకాశవాద రాజకీయాలు చేసి తిన్నింటి వాసలు లెక్కపెట్టారని, ఎవరి పాపం వారి వెంటే ఉంటుందన్నారు. కార్యక్రమంలో కేశంపేట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ గౌడ్ , సీనియర్ నాయకులు వేణు గోపాల్ చారి, కృష్ణ యాదవ్ , తిరుమలేష్ గౌడ్, యాదయ్య తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పలు కాలనీవాసుల సంపూర్ణ మద్దతు

- ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మాదాపూర్ డివిజన్ లోని పలు కాలనీ వాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం వారు సమావేశమై తమ మద్దతు నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. తనకు మద్దతు ప్రకటించిన కాలనీ వాసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గాంధీ కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. నేడు ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లు, అంతర్గత డ్రయినేజీలు, వీధి దీపాలు, విశాలమైన లింకు రోడ్లు ఏర్పడ్డాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళితబంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్.. తదితర పథకాలతో ఇంటింటికీ లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వాసులు పాల్గొన్నారు.







రాజేంద్రనగర్ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే మాటలను నమ్మొద్దు
- ప్రజాసేవకే నా జీవితం అంకితం : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర టెంపుల్, ఎక్స్‌టెన్షన్, బుద్వేల్, ఉప్పర్పల్లి రోడ్, ఉప్పరపల్లి కోర్ట్, బీరప్ప టెంపుల్, శివరాంపల్లి ప్రాంతాలలో ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని పేద ప్రజల కష్టాలను కళ్లారా చూసిన వ్యక్తిని ఆయన అన్నారు. నేను ప్రజల మనిషిని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను కాబట్టి వరసగా నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు నన్ను గెలిపించారని నాలుగో సారి కూడా నన్ను ఆశీర్వదించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చూసి ప్రతిపక్ష పార్టీలన్నీ ఉక్కిరిబిక్కిరి అయ్యాయని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మతతత్వ పార్టీలని మతాల మధ్య చిచ్చు పెట్టి లాభం పొందడానికి ప్రయత్నిస్తున్న బీజేపీ కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లనే హైదరాబాద్‌లో అనేక ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విశ్వ నగరంగా తీర్చిదిద్దడానికి మంత్రి కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నపూర్ణ పథకం కింద తెలంగాణలోని ప్రతి కుటుంబానికి సన్న బియ్యం సరఫరా, కేసీఆర్ బీమా కింద రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, వంట గ్యాస్ సబ్సిడీ కింద కేవలం 400 రూపాయలకే అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆసరా పింఛన్లు, వికలాంగుల పింఛన్లు పెంచుతామని, సౌభాగ్య లక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయల జీవన భృతి చెల్లిస్తామని ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు దశలవారీగా ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ అర్చన, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, కార్యదర్శి మహేష్, సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, బండారి శంకర్, సాయి మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఆగొద్దంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- కోట్లాది నిధులతో ఇబ్రహీంపట్నం అభివృద్ధి
- ఉద్యమంలా కొనసాగుతున్న రోడ్ల విస్తరణ
- విధ్వంసాలు సృష్టించే కాంగ్రెస్‌ను నమోదు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే విధ్వంసాలు సృష్టించే కాంగ్రెస్‌ను దరిదాపుల్లోకి కూడా రానివ్వొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధి మరో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్తుందని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తుందన్నారు. వేల కోట్లతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రమగామిగా నిలిపాయమని చెప్పారు. ఇబ్రహీంపట్నం నుంచి నాగన్‌పల్లి, పోల్కంపల్లి మీదుగా అనాజ్‌పూర్ రోడ్డును రూ.20 కోట్లతో విస్తరించడం జరిగిందని చెప్పారు. ఇబ్రహీంపట్నం నుంచి రాయపోలు మీదుగా తూప్రాన్‌పేట గేట్ వరకు రూ.32 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పూర్తి చేశామన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మంచాల రోడ్డు విస్తరణకు రూ.14 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి అక్టోపస్ మీదుగా వెళ్లే రోడ్డు అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిందన్నారు. ఈ రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. అంతే కాకుండా ఆయా కాలనీలో వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఆ నిధులు కూడా వచ్చాయని చెప్పారు. ఎన్నికల అనంతరం అన్ని కాలనీలకు మంజూరైన నిధులకు టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. ఈ అభివృద్ధి ఆగకుండా కొనసాగాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా పట్టణ ప్రణాళిక పేరుతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నం చెరువును సుందరీకరించుకుంటున్నామన్నారు. సీసీ రోడ్లను వేశామన్నారు. ఇంకా వేయాల్సిన కాలనీలు అనేకం ఉన్నాయని చెప్పారు. అభివద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సహితం నిరంతరంగా కొనసాగిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపడితే ఈ అభివృద్ధి మరింత వేగమంతమవుతుందని చెప్పారు. అందుకు ప్రజలందరూ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాగా ఇటీవల ఎన్నికల తరుణంలోనే కొంతమంది కళ్లబొల్లి మాటలతో వస్తున్నారని వారిని



నమ్మొద్దన్నారు. గ్రామీణ ప్రాంతంలో విధ్వంసాలు సృష్టించే కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తనను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రథమ చైర్మన్ భరత్‌కుమార్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వేత, మమతా శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, సుల్తాన్, నాయకులు వేణుగోపాల్‌రావు, రవీందర్, కొండ్రు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



ఇబ్రహీంపట్నంలో పగడాల యాదయ్యను గెలిపించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్కైలాబ్ బాబు
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్

నవతెలంగాణ-మంచాల

ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్కైలాబ్‌బాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బండ లేమూర్, బోడకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మీడియాతో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుంచి నేటి వరకూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూమి



కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, దున్నే వాడికి భూమి కావాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. అందులో భాగంగానే వేల ఎకరాల భూములను ప్రజలకు పంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టినట్టు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలను అమలు చేయాలని పోట్లాడేది సీపీఐ(ఎం) పార్టీనేనని స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలు నిర్మించేది కూడా సీపీఐ(ఎం)అని తెలిపారు. ఇలా అనేక సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగాలంటే ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు, మండల కమిటీ సభ్యులు పోచ మోనీ కృష్ణ, నాయకులు జోగు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేష్, నాయకులు కిషన్ నాయక్, కే.శ్రీనివాస్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు.





పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఆమనగల్

పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా అని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కడ్తాల్ మండలంలోని మైసిగండి, గడ్డమీది తాండా, పెద్దవేములోనిబావి, చిన్నవేములోనిబావి, ఎలుగురాల్ల తాండాల్లో స్థానిక నాయకులు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో లోని అన్ని పథకాలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి రంగాల్లో కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వారు చెప్పుకొచ్చారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వారు ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి నారాయ ణరెడ్డి, ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతకు ముందు వారు మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, సర్పంచ్ పాండు నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, సీనియర్ జిల్లా నాయకులు జవాహర్ లాల్ నాయక్, కిషన్ నాయక్, హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, చందోజీ, జహంగీర్ అలి, వేణు పంతులు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకరన్న విజయం ఖాయం

- జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కేశంపేట

షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకరన్న విజయం ఖాయమని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలో ఆమె వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి శంకరన్నాను భారీ మెజారిటీతో గెలిపంచాలని పజలను కోరారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, అనసూయమ్మ శ్రావణ్ రెడ్డి,రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్
- రాంనుంతల, ఆకుతోటపల్లి తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ఆమనగల్

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రాంనుంతల, చిన్నతాండ, పెద్దతాండ, కోనాపూర్, గౌరారం, ఆకుతోటపల్లి, శెట్టిపల్లి తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తదితరులుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా పంపాలని ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, సర్పంచ్ వడ్త్యావత్ సోనా శ్రీను నాయక్, ఎంపీటీసీ సభ్యులు సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, నిట్ట మంగమ్మ నారాయణ, బీఆర్ఎస్ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, కౌన్సిలర్ సోనా జైరామ్ నాయక్, సీనియర్ నాయకులు కోట శ్రీను, గుత్తి బాలస్వామి, సయ్యద్ ఖలీల్, తోట కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికలప్పుడు కేవలం ఓట్ల కోసం వచ్చే దళారుల కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని గండిపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా. మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ అన్నారు. గురువారం గండిపేట్ మండలంలోని నార్సింగి, మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన గ్యారెంటీలను నమ్మొద్దన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తే పెండింగ్ పనులను పూర్తి చేస్తారన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మణికొండ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, పుప్పాల్‌గూడలో మైనార్టీ మండలాధ్యక్షులు ఎండీ బషీరబాయ్, ఖానాపూర్‌లో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్ నర్సింహా, మంచిరేవులలో మేకల ప్రవీణ్‌యాదవ్, కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, పొన్న రమేష్, మహేష్‌రెడ్డి, కోకాపేట్‌లో కౌన్సిలర్ శివారెడ్డి, నాయకులు హరిశంకర్, విశ్వనాథ్, మల్లేష్‌యాదవ్, రామయాదవ్, వట్టినాగులపల్లి గ్రామంల్లో మాజీ ఎంపీటీసీ నాగేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు బ్యాగరి విష్ణువర్ధన్, పర్వేద రాజు, గౌలిదొడ్డి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, నార్సింగి ఆరో వార్డులో పత్తి శ్రీకాంత్‌రావ్, బండ్లగూడ కార్పొరేషన్ గంధంగూడ మొదటి వార్డులో తలారి చంద్రశేఖర్, రాజేంద్రనగర్‌లో నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు గండిపేట్ మండలం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వేళ్లారు. కార్యక్రమంలో నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మెన్లు ప్రవీణ్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మైనార్టీ మండలాధ్యక్షులు ఎండీ బషీర్, హరిశంకర్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్‌రావ్, నాయకులు నాగేషయాదవ్ తొల్కట్ట కృష్ణ, బిక్షపతి, చంద్ర శేఖర్‌రెడ్డి, బ్యాగరి విష్ణువర్ధన్, వేణుగోపాల్‌రెడ్డి, పర్వేద రాజు, మేడిపల్లి గణేష్, గణేష్‌రెడ్డి, డైరెక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మీబాయ్, మహేష్‌రెడ్డి, రామయాదవ్, మల్లేష్‌యాదవ్, విశ్వనాథ్, మహిపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో రామేశ్వరం నర్సింహా, తలారి మల్లేష్,



కేటీఆర్ రోడ్డు షోలో బీఆర్ఎస్ నాయకులు



వట్టినాగులపల్లి ప్రచారంలో నాగేష్‌యాదవ్, బ్యాగరి విష్ణువర్ధన్, పర్వేధ రాజు



నార్సింగిలో కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్ ప్రచారం



ప్రచారంలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, నాయకులు



శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



కోకాపేట్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు హరిశంకర్, నర్సింహా



పుప్పాల్‌గూడ ప్రచారంలో ఎండీ బషీర్



మంచిరేవుల ప్రచారంలో ప్రవీణ్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి



గంధంగూడలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

'ఆసరా' రూ.5 వేలు..కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి





● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

ఆసరా పింఛన్లను రూ.5 వేలకు పెంచుతూ..కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి కొత్తపథకం ద్వారా నెలకు రూ.3 వేల ఇస్తామని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోత్కూరు, మైలరం, గోడుగొనిపల్లి, మైలరం, బాస్పల్లి, దోర్నాలపల్లి, బొంపల్లి, తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్‌ను మళ్ళీ హ్యాట్రిక్ సీఎంను చేయాలన్నారు. కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మహేష్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేషం, సర్పంచ్ పద్మ శ్రీనివాస్, ఎంపీటీసీ రాములు సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌చారి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మయ్య, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి





నవతెలంగాణ-తాండూరు

కారు గుర్తుకు ఓటేసి తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తిరెడ్డి కోరారు. గురువారం తాండూరు మున్సిపల్ 18వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమెకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆమె ఆప్యాయంగా పలకరించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి



● ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య

● నల్లవెల్లిలో సీపీఐ(ఎం)నాయకుల ఇంటింటి ప్రచారం

● సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలని పిలుపు

నవతెలంగాణ-యాచారం

నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడే సీపీఐ (ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య కోరారు. గురువారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లిలో సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీపీఐ (ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఎర్రజెండా సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యేలు కొండిగారి రాములు, మస్కు నరసింహ లు పనిచేసిన కాలంలో ఎంతోమంది పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, ఇంటి స్థలాలు ఇప్పిచ్చారని గుర్తు చేశారు. ఎంతోమంది అసైన్డ్ రైతులకు వట్టాలిప్పించిన ఘనత ఎర్రజెండాది అని చెప్పారు. భూస్వాములు, పటేల్ పట్వారి వ్యవస్థ కొనసాగుతున్న కాలంలో ఎర్ర జెండా వెట్టి చాకిరి విముక్తి కోసం, ఉండే వాడికి భూమి కావాలని సీపీఐ(ఎం) పోరాటాలు చేసిందని వివరించారు. ప్రజలంతా ఎర్ర జెండా సుత్తి కొడవలిని మరువద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యాచారం ప్రాంతంలో ఒక్క పేదవాడికి ఉండటానికి ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. పేదవాడికి ఇల్లు రావాలన్నా రేషన్ కార్డు అందాలన్నా, ఆసరా పింఛన్లు, ఇంటి జాగాలు కావాలన్నా సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం కు ఓటు వేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యుడు విడుదల జంగయ్య, సీనియర్ నాయకులు సత్తయ్య, ఎమ్మె ఐలయ్య, మల్లేష్, శ్రీశైలం, కిరణ్, ఉస్మాన్, మహేష్, అబ్బా ష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల పెళ్లికి జడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-ఆమనగల్

నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్లికి జడ్పీటీసీ ఆర్థికసాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కడ్తాల్ మండలంలోని కొండ్రిగానిబోడు గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లి గుండు తండాకు చెందిన సేవ్యా జీజా దంపతుల కూతురు రాజేశ్వరి, కిరణ్ బామ్ని దంపతుల కూతురు శిరీష వివాహం నిశ్చయమైంది. ఇరువురు కుటుంబాల ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ గురువారం స్థానిక నాయకులతో కలిసి నూతన వధువులను ఆశీర్వదించి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి ఆడపడుచు కట్నంగా రూ.10,116లు అందజేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, నాయకులు శ్రీను, రాజు, గణేష్, సేవ్య, నరేష్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి మైలారం కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ యువకులు పి. అనంతయ్య ఎండీ నవాజ్ శ్రీశైలం నగేష్ నాయక్ శ్రీనివాస్ నాయక్ వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్న సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, మైలారం ఉపసర్పంచ్, వెంకటేశం, వార్డుసభ్యుడు రాజునాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో చోట మోటా నేతలకు హామీల జల్లు

● మండలంలో మొక్కుబడి ప్రచారం



నవతెలంగాణ-పెద్దేముల్

మండలంలో ప్రచారం వ్యూహం మారింది. ప్రలోభాలు పర్వం మొదలైంది. చోట మోటా నేతలను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ఎనలేని పాట్లు పడుతున్నారు. హామీల వర్షం కురిపిస్తున్నారు. ఇదే మంచి అవకాశంగా భావించిన గల్లీ లీడర్ సైతం కండువ మారుస్తున్నారు. పార్టీ నేతల చీత్కారాలకు గురై అసహనంతో ఉన్న నాయకులు పార్టీ మారుస్తున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం చేపట్టినా స్థానికంగా ఎమ్మెల్యేను గెలిపించుకుంటే కాంట్రాక్టులు దక్కుతాయని అభిప్రాయాలు జంపు జిలానీలో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికీ అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు తమ సొంత గూటికి కాం గ్రెస్‌లో చేరడంతో షాక్ తిన్న గులాబీ నేతలు నేతల దృష్టికి తీసుకు వెళ్లడంతో వారి హామీలతో జంపు జిలానీలను మళ్లీ తమ పార్టీలోకి తిరిగి చేర్చుకుంటున్నారు. కుల సంఘాల నేతలను మచ్చిక చేసుకునేందుకు మంతనాలు జరు పుతున్నారు. అవసరమనుకుంటే సంఘాల ముఖ్య నేతలను పార్టీ అభ్యర్థుల తో మాట్లాడిస్తున్నారు. గ్రూపులుగా విడిపోయి రాత్రి వేళ్లలోను ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఆశలు కలిగిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మండలంలో అభ్యర్థి గెలుపు కోసం ప్రధాన పార్టీల నేతలు విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. గ్రామ స్థాయిలో నేతలకు బాధ్యతలు అప్పగించడంతో వారంతా ఆ గ్రామ బూతు అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇలా ప్రచారానికి ఏ ఒక్క అవకాశమూ వదలడం లేదు.

పెద్ద అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని 5 వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దండెం రాంరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికోసం మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏదో రూపంలో ప్రతి కుటుంబానికీ లబ్ది చేకూరిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి మం చిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ చెరుకూరి రేణుక జగన్, సౌండ్ శ్రీను, సువర్ణ, రవీందర్, రాజు తదితరులున్నారు.

బాటసింగారంలో మంచిరెడ్డి మౌనిక ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

'కాంగ్రెస్‌ను ఓడిద్దాం-అభివృద్ధిని సాధిద్దాం' అనే నినాదంతో బీఆర్ఎస్ నాయకురాలు మంచి రెడ్డి మౌనిక మండలంలోని బాటసింగారం గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఓటర్ల దగ్గరకు వెళ్లి ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్తించారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. సర్పంచ్ ఎర్రవల్లి లతశ్రీగౌరీ శంకరాచారి, వార్డు సభ్యులు ఉమాకాంత్, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



- పనిచేసే వారికే పట్టం కడదాం..
- మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ కొడదాం
- బీఆర్ఎస్ నాయకులు బస్వాపురం అంజయ్యగౌడ్

నవతెలంగాణ-మొయినాబాద్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ నాయకులు బసవపురం అంజయ్యగౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఇంటింటికీ ప్రచారం చేసి, అభివృద్ధి, సంక్షేమ పథాకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే వారికే పట్టం కడదామనీ, అభివృద్ధికిన చూసి ఓటేయ్యాలన్నారు. భవిష్యత్‌లో బంగారు తెలంగాణ కావాలంటే కేసీఆర్ ప్రభుత్వమే రావాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాలె యాదయ్య మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యే,హ్యాట్రిక్ సీఎంగా వారు గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం







- ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- గడ్డంమల్లయ్యగూడ, గున్‌గల్, యాచారం గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-యాచారం

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డంమల్లయ్యగూడ, గున్‌గల్, యాచారం గ్రామాల్లో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. ప్రచార ర్యాలీని ఉద్దేశించి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎంపీ నిధులతో గున్‌గల్, గడ్డమల్లయ్యగూడ గ్రామాలకు రోడ్డును వేయించడం జరిగిందన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఇబ్రహీంపట్నంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మస్కు నరసింహ, గడ్డమల్లయ్యగూడ సర్పంచ్ అచ్చన జంగయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, గిరమోని రవీందర్, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, ఉప్పల భాస్కర్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- సర్పంచ్‌ల సంఘం పోరం మండల అధ్యక్షులు తామస్ రెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని సర్పంచ్‌ల సంఘం పోరం మండల అధ్యక్షులు తామస్‌రెడ్డి అన్నారు. గురువారం కల్వకోలు గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఆపదలో కానరానీ నాయకులు నేడు ఓట్లు రాగానే గ్రామాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ఆహర్నిశలు కృషి చేస్తున్న మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ.వేల కోట్లతో నియోజకవర్గం రూపురేఖలను మార్చారని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించి నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొజ్జం చంద్రయ్య యాదవ్, పులిమామిడి జనార్ధన్‌గౌడ్, ఆరడి వెంకటేష్ యాదవ, బూత్ కమిటీ అధ్యక్షులు పెంజర్ల గోవర్ధన్, కిష్టయ్య తదిదారులు పాల్గొన్నారు.

సీఎం సభలు సక్సెస్

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని మహేశ్వరం, వికారాబాద్ నియోజకవర్గంలో గురువారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్ అయ్యాయి. మహేశ్వరంలో సబితాఇంద్రారెడ్డి, వికారాబాద్ మెతుకు ఆనంద్‌ల తరపున సీఎం కేసీఆర్ ప్రచారం నిర్వహించారు. ఇరువురిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.













